1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 274 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 17 సెప్టెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 274 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 17 September 2025 PAGES : 8 PRICE : 3/-

# రాష్ట్ర వృద్ధిరేటు 15శాతం సాధించాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 16)



సీఐజీఆర్ 13.49శాతం వృద్ధి సాధించామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. కలెక్టర్ల సదస్సు ముగింపు సందర్భంగా సీఎం మాట్లాడారు. " రాష్ట్రానికి ఏటా కావాల్సిన ఆదాయం రూ.76వేల కోట్లు. గతేడాది 12.02శాతం వృద్ధి సాధించాం. కొన్ని జిల్లాల్లో వృద్ధి చాలా బాగుంది.. కొన్ని జిల్లాల్లో వృద్ధి లేదు. వృద్ధిపై అందరూ దృష్టి పెట్టాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. దీర్ఘకాలం ప్రయోజనాల దృష్ట్యా పది సూత్రాలు తీసుకువచ్చాం. ఉపాధి కల్పనకు భవిష్యత్తులో చాలా ప్రాధాన్యం ఉంటుంది. రాష్ట్ర వృద్ధిరేటు 15 శాతం సాధించాలి. శాంతిభద్రతలు బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి.

ఒక కుటుంబం.. ఒక వ్యాపారవేత్త నినాదం తీసుకున్నాం. నైపుణ్యం పోర్టల్ ద్వారా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నాం. ఉపాధి కల్పనతో ఆదాయం సృష్టి జరుగుతుంది. మానవ వనరులను సమర్థంగా ఉపయోగించుకోవాలి. ఈ ఏడాది 35శాతం క్రైమ్ రేటు తగ్గాలి. జిల్లాల్లో పరిస్థితుల మేరకు కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలి. అన్ని కార్యాలయాల్లో గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలి. రాయలసీమకు సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీ వచ్చే అవకాశం ఉంది. అన్ని వాహనాలు ఎలక్ట్రిక్‌కు మారాల్సిన అవసరం ఉంది. సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్ భారం తగ్గుతుంది. సర్క్యులర్ ఎకానమీలో పోలీసు వ్యవస్థ భాగస్వామ్యం కావాలి" అని సీఎం వివరించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, ఎన్.ఎం.డీ ఫరూక్, సీఎస్, డీజీపీ సదస్సులో పాల్గొన్నారు.

## 16వేల మంది విదేశీయులను దేశం నుంచి బహిష్కరించనున్న కేంద్రం..



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 16)

దేశం నుంచి 16వేల మంది విదేశీయులను బహిష్కరించడానికి కేంద్రం చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. భారత్‌లో ఇటీవల అమల్లోకి వచ్చిన కొత్త వలస చట్టాల ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. నార్కోటిక్స్ రవాణా , ఇతర నేరాలతో సంబంధమున్న దాదాపు 16,000 మంది విదేశీయులను దేశంలోని పలు ప్రాంతాల్లో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అదుపులోకి తీసుకున్నట్లు ప్రభుత్వ -మిగతా 2లో

## గొల్లపూడి భూములపై పొలిటికల్ హీట్... రెడ్ బుక్ తీస్తానన్న బుద్దా వెంకన్న

విజయవాడ ఉత్సవ్‌పై రగడ

ఆలయ భూములపై టీడీపీ, వైసీపీ మాటల యుద్ధం

పేర్ని నాని ఆరోపణలపై బుద్దా వెంకన్న ఫైర్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 16)

విజయవాడలో నిర్వహించ తలపెట్టిన 'విజయవాడ ఉత్సవ్' కార్యక్రమం టీడీపీ, వైసీపీల మధ్య తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఉత్సవాల పేరుతో కూటమి ప్రభుత్వం విలువైన దేవాలయ భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తోందని వైసీపీ ఆరోపిస్తుండగా, ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని టీడీపీ గట్టిగా బదులిస్తోంది.

విజయవాడ గొల్లపూడిలోని గొడుగుపేట శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి చెందిన 39.99 ఎకరాల భూమిని లీజు పేరుతో శాశ్వతంగా కట్టబెట్టేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోందని మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్ర ఆరోపణలు చేశారు. పర్యాటక ప్రోత్సాహం, ఎగ్జిబిషన్ ముసుగులో ఈ భూములను కొట్టేయాలని చూస్తున్నారని, ఇందులో టీడీపీ నేతల -మిగతా 2లో

## అమెరికా-పాక్ స్నేహబంధం.. వచ్చేవారం ట్రంప్‌తో షరీఫ్ భేటీ..?

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 16)



అమెరికా, పాకిస్థాన్ రోజురోజుకూ చేరువవుతున్నాయి. దానికి తగ్గట్టే పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అగ్రరాజ్యంలో పర్యటించనున్నారు. వచ్చేవారం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ కానున్నారని సమాచారం. సెప్టెంబర్ 25న వారి మధ్య చర్చలు జరగనున్నాయని పాక్ మీడియా కథనం పేర్కొంది.

%అమెరికాలో ఐరాస సభ్య దేశాల ప్రతినిధుల అత్యున్నత స్థాయి సమావేశాలు ఈ నెల 23 నుంచి 29 వరకు జరగనున్నాయి. ఈ క్రమంలోనే యూఎస్, పాక్ నేతల మధ్య భేటీ జరగనుందని సమాచారం. దాయాది దేశంలో సంభవించిన వరదలు, ఖతార్‌పై ఇజ్రాయెల్ దాడుల గురించి వారు చర్చించే అవకాశం ఉంది. అలాగే భారత్-పాక్ మధ్య ఉన్న దౌత్యపరమైన ఉద్రిక్తతలు చర్చకు రానున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ పర్యటనపై ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. పాక్ ఆర్మీ చీఫ్ ఆసిం మునీర్ అమెరికాలో వరుస పర్యటనలు చేసిన సంగతి తెలిసిందే. -మిగతా 2లో

## బిహార్ ఎన్నికల ప్రచారంలో "ఛలో జీతే హై"..మోదీ బాల్యంపై సినిమా..

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 16)

ప్రధాని నరేంద్రమోదీకి బుధవారం 75 ఏళ్లు నిండుతాయి. ఈ నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ వినూత్న కార్యక్రమాలకు తెరతీసింది. బిహార్‌లోని 243 నియోజకవర్గాల్లో 'ఛలో జీతే హై' పేరిట ఆయన బాల్యంపై తీసిన సినిమాని ప్రదర్శించనుంది. అలాగే 'సేవా పఖ్వాడా' పేరిట రెండు వారాలు కార్యక్రమాలు నిర్వహించనుంది.

రక్తదాన శిబిరాలు, స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మోదీ సాధించిన విజయాలను ప్రదర్శించనుంది. ఇక ఈ ప్రదర్శనల కోసం 243 వాహనాలను భాజపా సిద్ధం చేసింది. -మిగతా 2లో



## మోదీ మొదటి సమావేశంలోనే ఆ మాట చెప్పారు: నాగార్జున

ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా నాగార్జున శుభాకాంక్షలు

2014లో తొలిసారి మోదీని కలిసిన నాటి జ్ఞాపకాలు వెల్లడి

ఎంత ఎదిగినా వినయం వీడొద్దని ప్రధాని సలహా ఇచ్చారన్న నాగార్జున

అభిమానులతో తాను నడుచుకున్న తీరును మోదీ గుర్తుచేయడంపై ఆశ్చర్యం

మన్ కీ బాత్' లో ఏఎన్నార్ ను స్మరించుకున్నారని వెల్లడి

భారత్ కు మళ్లీ మీరే కావాలంటూ ఆకాంక్ష



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,సెప్టెంబర్ 16)

ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో తనకున్న ప్రత్యేక అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రేపు (సెప్టెంబరు 17) ప్రధాని మోదీ 75వ జన్మదినం సందర్భంగా, 2014లో ఆయనతో జరిగిన తొలి సమావేశంలోని మధుర జ్ఞాపకాలను నాగార్జున సామాజిక మాధ్యమ వేదికగా పంచుకున్నారు. ఆ భేటీలో మోదీ -మిగతా 2లో

## దేశం మొత్తం మన వైపు చూసేలా 'విజయవాడ ఉత్సవ్': మంత్రి సత్యకుమార్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 16)



అంతరించిపోతున్న కళలను పరిరక్షించుకుంటూ 'విజయవాడ ఉత్సవ్' నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 11 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాల్లో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. నగరంలోని ఓ హోటల్‌లో ఉత్సవాల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. దీనికి ఉమ్మడి కృష్ణా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కూటమి నాయకులు హాజరయ్యారు. ఈ వేడుకలు విజయవంతం చేయడంపై నేతలు చర్చించారు.

"దసరా అంటే ప్రజలకు విజయవాడ వెళ్లాలనిపించేలా.. దేశం మొత్తం ఇటు వైపు చూసేలా ఈ వేడుకలు నిర్వహిస్తాం. నగరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయి. ఈ ఏడాది మొదలు పెట్టిన చిన్న ప్రయత్నం ప్రపంచానికి విస్తరించేలా చేస్తాం. మైసూర్ తరహాలో విజయవాడ ఫెస్ట్ నిర్వహిస్తాం. ఈ జిల్లాకు ఇన్‌ఛార్జ్ మంత్రిగా ఉన్న సమయంలో నాకు భాగస్వామ్యం కల్పించడం సంతోషంగా ఉంది" అని సత్యకుమార్ అన్నారు.

## సింగపూర్‌లో సెంటోసా ఐలాండ్‌ను సందర్శించిన విశాఖ ఎంపీ శ్రీభరత్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 16)



విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ సింగపూర్‌లో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా సెంటోసా ఐలాండ్‌ను ఎంపీ సందర్శించారు. అక్కడి బీచ్‌లు, మౌలిక సదుపాయాలను పరిశీలించి విశాఖలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఉన్న అవకాశాలను స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. లక్షలాది మంది పర్యాటకులను ఆకర్షించే సెంటోసా అభివృద్ధి ప్రయాణం, అమలు చేసిన వ్యూహాల గురించి మేనేజ్‌మెంట్ టీమ్ శ్రీభరత్‌కి వివరంగా అవగాహన కల్పించింది.

స్థిరమైన అభివృద్ధి, ప్రపంచస్థాయి ఉత్తమ పద్ధతులు, అధునాతన సౌకర్యాలతో పర్యాటకులకు మెరుగైన అనుభవం కల్పించే మార్గాలపై దృష్టిపెడుతున్నట్లు ఎంపీ చెప్పారు. టూరిజం, భద్రత నిర్వహణలో ఏఐ వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా పలు అంశాలపై వారితో ఆయన చర్చించారు. విశాఖకు సముద్ర తీరం, సాంస్కృతిక వారసత్వం, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్లకు వేదిక కావడానికి ఉన్న అవకాశాలను శ్రీభరత్ వివరించారు.

# విశ్వకర్మ దేవాలయంలో శ్రీ దుర్గాసప్తశతీ పునఃశ్చరణ తరగతులు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 16)

ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలో శ్రీ గాయత్రి సమేత విరాట్ విశ్వకర్మ దేవాలయంలో మూడు రోజులపాటు శ్రీ దుర్గాసప్తశతీ పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అర్చక పురోహితులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్రీమాతా వేద సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మశ్రీ గోనుగుంట నాగేశ్వర శర్మ పరిషత్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోతులూరి శివబ్రహ్మాచార్యులు ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ కడియంపాటి గౌరీ శంకర్ శ్రీ గాయత్రి స్మార్తగమ వేద సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బ్రహ్మశ్రీ ఆకుమళ్ళ మోహన్ రావు, బ్రహ్మశ్రీ ఉప్పులూరి చిన్న బ్రహ్మయ్య ఆచార్యులు బ్రహ్మశ్రీ కోవూరి జగదీశ్వరాచార్యులు బ్రహ్మశ్రీ, ఆకుమళ్ళ శివయ్యా చార్యులు బ్రహ్మశ్రీ చోడ వీరభద్రాచార్యులు తదితర వేద పండితులు పాల్గొన్నారు

# పిల్లలలకు దంత పరీక్షలు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 16)

ఆంధ్ర ప్రదేశ్ ఆరోగ్యశాఖ మంత్రి వై సత్య కుమార్ యాదవ్ జన్మదినం సందర్భంగా డాక్టర్ కిరణ్ డెంటల్ ఆధ్వర్యంలో మంగళవారం వివేకానంద మున్సిపల్ స్కూల్ పిల్లలకి పరీక్షలు నిర్వహించిన అనంతరం వారికి కావాల్సిన కోల్గేట్ పేస్ట్ అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, సీనియర్ నాయకులు శాసనాల సరోజిని, చిన్నయ్య శ్రీకాంత్, సత్యం, టౌన్ అధ్యక్షుడు పి ఆంజనేయులు, సతీష్, శివప్రసాద్, శేషిరెడ్డి, రాజు యాదవ్, సుజాత, నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం

## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా గారపాటి గోపీ చంద్ ప్రకాష్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 16)

ఈ నెల 14 న తిరుపతిలో జీజేఎల్ఏ ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర ఎన్నికలలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఉలవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చరిత్ర అధ్యాపకునిగా పనిచేస్తున్న గారపాటి గోపీ చంద్ ప్రకాష్ ను జీజేఎల్ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గా జోన్ 3 నుండి ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా గోపీ చంద్ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేసి అసోసియేషన్ ను బలోపేతం చేస్తానని తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

# 16వేల మంది విదేశీయులను దేశం నుంచి బహిష్కరించనున్న కేంద్రం..

వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం నిర్బంధ కేంద్రాల్లో ఉన్నవారందరినీ దేశం నుంచి బహిష్కరించడానికి హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పలు జాతీయ మీడియాల్లో వార్తలు వస్తున్నాయి.

ఫోర్జరీ పత్రాలతో దేశంలో అక్రమంగా నివాసముంటున్న విదేశీయులకు కఠిన శిక్షలు విధించే కొత్త చట్టం సెప్టెంబర్ 2న అమల్లోకి వచ్చింది. వలసలు, విదేశీయుల చట్టం-2025గా వ్యవహరిస్తున్న దీనిని బడ్జెట్ సమావేశాల్లో పార్లమెంటు ఆమోదించగా.. ఏప్రిల్ 4న రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. నాలుగు పాత చట్టాల స్థానంలో ఇది అమల్లోకి వచ్చింది. ఇందులోభాగంగా తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో దేశంలోకి ప్రవేశించిన విదేశీయులకు కనిష్టంగా రెండేళ్లు, గరిష్టంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష.. రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు జరిమానా విధించే అవకాశం ఉంటుంది.

మహిళా అధికారి ఇంట్లో నోట్ల కట్టలు.. బంగారు ఆభరణాలు

నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినా.. భారత్‌లో పేదరికంలో మగ్గుతున్నవారు కోట్లాది మంది ఉన్నారు. పేదరికాన్ని అంతం చేయడానికి ప్రభుత్వాలు రూ.కోట్ల నిధులతో సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంది. అయితే ఈ సమస్య పరిష్కారంలో అక్రమ వలసలు ప్రధాన అడ్డుగోడగా నిలుస్తున్నాయి. సరిహద్దు దేశాల నుంచి అక్రమంగా ప్రవేశించిన విదేశీయులు చట్టవిరుద్ధంగా ఉండడమే కాకుండా అసలైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమఫలాలను వీరు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం అమల్లోకి తీసుకువచ్చిన వలసలు, విదేశీయుల చట్టం ద్వారా వారిని దేశం నుంచి బహిష్కరించడానికి చర్యలు తీసుకుంటోంది.

# గొల్లపూడి భూములపై పొలిటికల్ హీట్... రెడ్ బుక్ తీస్తానన్న బుద్దా వెంకన్న

ప్రమేయం కూడా ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనల ప్రకారం, ఇందులో 5 ఎకరాలను గోల్ఫ్ ప్రాక్టీస్ రేంజ్‌కు, మిగిలిన 34.99 ఎకరాలను విజయవాడ ఉత్సవ్ కోసం శాశ్వత ఎగ్జిబిషన్ గ్రౌండ్‌గా కేటాయించబోతున్నారని ఆయన వివరించారు.

వైసీపీ ఆరోపణలపై టీడీపీ సీనియర్ నేత బుద్ధా వెంకన్న తీవ్రంగా స్పందించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని కొట్టిపారేశారు. కేవలం ఉత్సవాలను అడ్డుకోవాలనే దురుద్దేశంతోనే దేవినేని అవినాశ్, వెల్లంపల్లి శ్రీనివాస్, పేర్ని నాని వంటి వారు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉత్సవాలు ముగిసిన వెంటనే ఆ భూములను తిరిగి దేవదాయ శాఖకు అప్పగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బుద్ధా వెంకన్న... వైసీపీ నేతలకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. రాబోయే రోజుల్లో ఒక్కొక్కరి జాతకాలు తన రెడ్ బుక్ నుంచి బయటకు వస్తాయని అన్నారు. ముందుగా మచిలీపట్నంలోని దేవదాయ భూముల దోపిడీపై పేర్ని నాని సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# అమెరికా-పాక్ స్నేహబంధం.. వచ్చేవారం ట్రంప్‌తో షరీఫ్ భేటీ..?

ఆపరేషన్ సిందూర్ తర్వాత ట్రంప్ విందులో పాల్గొన్న మునీర్.. తర్వాత రెండు నెలలకే మరోసారి అక్కడకు వెళ్లారు. అమెరికా, పాకిస్థాన్ మధ్య ఉన్న పరస్పర ప్రయోజనాలే వాటిని దగ్గర చేస్తున్నాయి. ఆర్థిక సమస్యలతో కునారిల్లుతున్న ఇస్లామాబాద్‌కు ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల నుంచి సాయం అందాలన్నా, ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ ఆంక్షలను తప్పించుకోవాలన్నా అమెరికా సహకారం కావాలి. బలూచిస్థాన్ తిరుగుబాటుదారులు, తెహ్రీకే తాలిబన్ దాడులను ఎదుర్కొనేందుకూ వాషింగ్టన్ తోడ్పాటు కావాలి. భారత్‌తో దౌత్యపరమైన ఉద్రిక్తతల వేళ.. ఈ అనుబంధం అవసరం అని దాయాది భావిస్తోంది. రష్యా, చైనాల ప్రాబల్యం దృష్ట్యా వాటిని ఎదుర్కోవడానికి అగ్రదేశానికి పాక్ అవసరమవుతుంది. పాక్‌లో అస్థిర పరిస్థితులు నెలకొంటే, అణ్వాయుధాలు ఉగ్రవాదుల చేతుల్లోకి వెళ్లే ప్రమాదముంది. దీన్ని నిరోధించాలన్నా, అణ్వాయుధ టెక్నాలజీ, ముడిపదార్థాలు ఇరాన్‌లాంటి దేశాలకు అందకుండా చూడాలన్నా పాక్ తమ కనుసన్నల్లో ఉండాల్సిందేనని అమెరికా కోరుకుంటోంది. ఇలాంటి కారణాలే రెండు దేశాలను దగ్గర చేస్తున్నాయి. ఆ రెండు దేశాలది స్నేహం కాదని, పక్కా వ్యాపారమని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

# మోదీ మొదటి సమావేశంలోనే ఆ మాట చెప్పారు: నాగార్జున

తనకు జీవితాంతం గుర్తుండిపోయే ఒక అమూల్యమైన సలహా ఇచ్చారని వెల్లడించారు.

ఈ విషయమై నాగార్జున ఒక వీడియోను విడుదల చేశారు. 2014లో గాంధీనగర్‌లో తొలిసారి మోదీని కలిశానని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆ సమావేశంలో మోదీ తనతో మాట్లాడుతూ, "నా స్నేహితుల పిల్లలు మిమ్మల్ని ఫోటో అడిగినప్పుడు, మీరు ఎంతో ఆప్యాయంగా దగ్గరకు పిలిచి ఫోటో దిగారని వాళ్లు నాతో చెప్పారు. మీ చుట్టూ భద్రత ఉన్నా మీరు అలా చేయడం వాళ్లకు బాగా నచ్చింది" అని అన్నారని నాగార్జున గుర్తు చేసుకున్నారు.

ఈ సంఘటనను ప్రస్తావిస్తూ మోదీ, "మీలో ఉన్న ఆ వినయాన్ని, సహానుభూతిని ఎప్పటికీ వదులుకోవద్దు. మనిషికి అవి చాలా ముఖ్యం" అని తనకు సలహా ఇచ్చారని నాగార్జున పేర్కొన్నారు. ఆ చిన్న విషయాన్ని కూడా మోదీ గుర్తుపెట్టుకుని చెప్పడంతో తాను ఆశ్చర్యపోయానని అన్నారు.

తన తండ్రి అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా ప్రధాని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ఆయనను స్మరించుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నాగార్జున తెలిపారు. దేశం కోసం మోదీ తన వ్యక్తిగత జీవితాన్ని, ఎన్నో కోరికలను త్యాగం చేశారని నాగార్జున ప్రశంసించారు.

ప్రధాని మోదీకి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, "సర్, మీరు ఆరోగ్యంగా ఉండాలి. భారతదేశానికి మీరు మళ్లీ కావాలి, దేశానికి మీ అవసరం ఉంది" అని నాగార్జున తన వీడియోలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

# బిహార్ ఎన్నికల ప్రచారంలో "ఛలో జీతే హై"..మోదీ బాల్యంపై సినిమా..

వాటికి పెద్ద ఎల్ఈడీ తెరలు ఉన్నాయి. మంగళవారం పట్నాలో కేంద్రమంత్రి నిత్యానంద్ రాయ్ వాటిని జెండా ఊపి ప్రారంభించారు. "ఇది కేవలం ఒక సినిమా కాదు. ఆయన చిన్ననాటి జీవితంలో చవిచూసిన వాస్తవాలు. ఆయన పేదరికాన్ని అనుభవించారు. తన తల్లిపడిన కష్టాలను దగ్గరి నుంచి చూశారు. అందుకే ఆయనకు పేదలు అనుభవించే బాధ తెలుసు" అని మంత్రి ఆ సందర్భంగా వెల్లడించారు. ఈ 'ఛలో జీతే హై' సినిమాకు మంగేశ్ హడవాలే దర్శకత్వం వహించారు. ఇతరుల కోసం జీవించేవారు మాత్రమే అసలైన జీవితం జీవిస్తారంటూ స్వామి వివేకానంద చెప్పిన సూక్తిని స్ఫూర్తిగా తీసుకున్న ఓ బాలుడి గురించి అందులో ప్రస్తావించారు. బెస్ట్ నాన్ ఫీచర్ ఫిల్మ్‌గా అది జాతీయ అవార్డు కూడా సొంతం చేసుకోవడం విశేషం. ఈ లఘు చిత్రం 2018లో విడుదలైంది. ప్రధాని మోదీ చిన్ననాటి జీవితమే ఈ సినిమా కథకు ప్రేరణ. ప్రస్తుతం బిహార్‌లో ఎన్నికల హడావుడి నడుస్తోంది. త్వరలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకానుంది.

# పల్నాడు ప్రాంతంపై చెరగని సంతకం కోడెల ప్రస్థానం


## కోడెల కాంస్య విగ్రహావిష్కరణలో ఎంపీ లావు, చీఫ్ విప్ జీవీ


## వినుకొండలో ఘనంగా డాక్టర్ కోడెల శివప్రసాదరావు కాంస్య విగ్రహావిష్కరణ

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, సెప్టెంబర్ 16)



పల్నాడు ప్రాంతంపై చెరగని సంతకంగా కోడెలం ప్రస్థానమని ఎంపీ లావు కృష్ణ దేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కొనియాడారు. రూపాయికే వైద్యం చేసిన పేదల డాక్టర్‌గా, రాజకీయాల్లో తిరుగులేని పల్నాటి పులిగా ఆయన ప్రయాణం అనితర సాధ్యమ ంటూ ఘన నివాళులు అర్పించారు. వినుకొండ నరసరావుపేట రోడ్డులోని ఎన్నెస్పీ మైదానం వద్ద ఏర్పాటు చేసిన మాజీ సభాపతి కోడెల శివప్రసాదరావు వర్ధంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారు మహమ్మద్ షరీఫ్, రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి కోడెల శివరామ్ తో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విగ్రహాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఎన్టీఆర్, చంద్రబాబు మంత్రివర్గాల్లో వివిధ శాఖల బాధ్యతలు, స్పీకర్‌గా కూడా పనిచేసిన కోడెల ఏ పదవి ఇచ్చినా ఆ పదవికే వన్నె తెచ్చారన్నారు. రాజకీయాల్లో విలువలకు ప్రాధాన్యం ఇచ్చారని, అను నిత్యం అభివృద్ధి కోసం ఆలోచించేవారని అన్నారు. చంద్రబాబు యువపారిశ్రామిక వేత్తలు రాజకీయాల్లోకి రావాలన్న ఆ పిలుపు మేరకు తెలుగుదేశంలో అడుగు పెట్టిన తనకు తొలినాళ్లలో గురువుగా అనేక సలహాలు ఇచ్చారని తెలిపారు. అలానే పల్నాడు, ఉమ్మడి గుంటూరు జిల్లాను అభివృద్ధిలో ముందు నిలిపారని, తాగునీటి పథకం, కోటప్పకొండ త్రికూటేశ్వర దేవాలయం, కోడెల స్టేడియం సహా చరిత్రలో నిలిచిపోయే ఎన్నో పనులు చేశారన్నారు. పల్నాడు పులిగా ఏదైనా ధైర్యంగా ముక్కుసూటిగా మాట్లాడే వారన్నారు. నవ్యాంధ్ర ప్రదేశ్‌లో చంద్రబాబు చేట్టిన స్వచ్ఛంధ్రప్రదేశ్‌లో సత్తనపల్లిని అగ్రస్థానంలో నిలిపారని, మరుగుదొడ్ల నిర్మాణంలో నియోజక వర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. అలానే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాట సింహంగా నిలిచారని, వైకాపా వేధింపులకు ఎదురొడ్డి పోరాడారన్నారు. ఆ క్రమంలోనే వైకాపా దుర్మార్గపు పాలనలో తప్పుడు కేసులు పెట్టి బలవన్మరణానికి కారణమయ్యారని, ప్రతిగా ప్రజలు వైకాపాను చిత్తుగా ఓడించి కోడెల ఆత్మకు శాంతి కలిగేలా చేశారన్నారు. అనంతరం నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ కోడెల పేద ప్రజల పెన్నిధిగా, అభివృద్ధికి చిరునామాగా నిలిచారన్నారు.





అత్యంత క్లిష్టమైన నరసరావుపేటను ఎంచుకొని ఆ గడ్డమీద గెలిచి తన పోరాటం పటిమని నిరూపించారని, ప్రజా పోరాటాలు, కోడెల కవలల్లా అనిపించే వారని కొనియాడారు. వారి స్ఫూర్తితోనే నడుచుకుంటూ అభివృద్ధికి పెద్ద పేట వేస్తున్నామని తెలిపారు. వరికెపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల కేంద్రమంత్రి ఆమోదం తెలిపిన వినుకొండ నుంచి గుంటూరు వరకు జాతీయ రహదారి పూర్తి, ప్రతి ఇంటికి నీటిని అందించే విధంగా కృషి చేస్తున్నామని ప్రకటించారు.

# నూజండ్లలోస్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## వినుకొండ మార్కెట్ కమిటీ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్

(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, సెప్టెంబర్ 16)



నూజెండ్ల మండల కేంద్రంలో సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో వినుకొండ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఇంటి ముందుకు రేషన్ బండి బజార్లో పెట్టిన గాని గంటల తరబడి ఎదురు చూసే వాళ్ళని కానీ ఈరోజు రేషన్ డీలర్ల వద్దకు కార్డు దారులు గంటల తరబడి ఎదురు చూడకుండా వెళ్లిన వెంటనే రేషన్ తెచ్చుకుంటున్నారని ఈ సందర్భంగా అన్నారు. అలాగే ప్రస్తుతం ఈ స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ సరుకులను జిల్లాలోని ఏ ప్రాంతంలో నైనా రేషన్ తీసుకోవచ్చని తెలియజేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా ప్రతి ఒక్కరికి రేషన్ సరుకులు పంపిణీ చేస్తున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక వైపు సంక్షేమం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ 6 పథకాలను అవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను చేస్తున్న మంచి ప్రభుత్వం ఇది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల నాయకులు పాల్గొన్నారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## మంత్రి స్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)
రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి రాజాబాబు మంగళవారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సమస్యలపై ఇరువురు చర్చించారు.

## వైభవంగా శ్రీ హరిహర క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, సెప్టెంబర్ 16)
దసరా పండగ సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శిద్దా వెంకటేశ్వర్లు వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు దేవి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరపనున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 22వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మి పద్మావతి దంపతులు, వారి సోదరులు కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో దసరా శరన్నవ రాత్రుల వేడుకలకు అంకురార్పణ జరుపనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలియచేశారు. సోమవారం సాయంత్రం తొలి రోజు శ్రీ వాసవి అమ్మవారు, శ్రీ పార్వతీ దేవి అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తారని, తదుపరి బాలికలకు శ్రీ నవ దుర్గ దేవి పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేడుకలలో రెండవ రోజు మంగళవారం అమ్మవారు శ్రీ గాయత్రీ దేవి అలంకరణ, రాత్రి హరిద్రాభిషేకం, మూడవ రోజు బుధవారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవి అలంకరణ, తదుపరి అమ్మవారికి ధాన్యాభిషేకం, నాలుగవ రోజు గురువారం అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అలంకరణ రాత్రికి అమ్మవారికి కుంకుమాభిషేకం, శుక్రవారం అయిదవ రోజు అమ్మవారు శ్రీ మహా లక్ష్మి దేవి అలంకరణ, రాత్రికి (తరువాయి 4లో...)

## కట్టుకున్న భార్యను కడ తేర్చేందుకు కుట్ర

### స్థానికుల సహాయంతో ప్రాణాలు దక్కించుకున్న మహిళ
### అక్రమ సంబంధమే కారణం



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 16)
ఎంతో అన్యోన్యంగా జీవనం గడుపుతు ముగ్గురు పిల్లలతో సంతోషంగా ఉన్న ఆ కుటుంబంలో అక్రమ సంబంధం అనే మహమ్మారి మోజులో పడి భార్యను కడతేర్చేందుకు పూనుకున్నాడు ఓ ప్రబుద్ధుడు. భార్యపై లేని పోని అనుమానాలు పెట్టుకొని పూటుగా మద్యంసేవించి భార్య రెండు చేతులన రెండుగుంజలకు కట్టేసి మానవత్వాన్ని మంటగలిపి, భార్యపైపైశాచికత్వాన్నిప్రదర్శిస్తూ చంపేందుకు ప్రయత్నిస్తున్న శాడిస్ట్ భర్త వైనం. వివరాల్లోకి వెళితే మండలంలోని కలుజువ్వలపాడు జి బాలాజీకి భాగ్యలక్ష్మికి సుమారు 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ముచ్చటగా ముగ్గురు సంతానం కలరు. వీరి అన్యోన్యమైన జీవితంలో బాలాజీకి ఒక పరాయి స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యను ప్రతిరోజు చిత్రహింసలకు గురి చేసేవాడు. కానీ కొంతకాలంగా పరాయి స్త్రీతోనే అక్రమసంబంధంపెట్టుకుని భార్య,పిల్లల యొక్కయోగక్షేమాలను మరిచి గాలికి వదిలేసి హైదరాబాదులో సహజీవనం చేసేవారు. దీంతో భాగ్యలక్ష్మి ముగ్గురుపిల్లలబాగోగులు చూసుకునేందుకు (తరువాయి 4లో...)

## 5 కిలోల గంజాయి స్వాధీనం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)
ఒంగోలు రైల్వేస్టేషన్లో సోమవారం సాయంత్రం విశాఖపట్నం నుంచి వస్తున్న పూరి ఎక్స్ప్రెస్ రైలులో జిఆర్‌పి పోలీస్, రైల్వే పోలీస్, ఈగల్ టీం తనిఖీలు చేపట్టగా అందులో కేరళకు చెందిన ఒక వ్యక్తి నుంచి ఐదు కేజీల 350 గ్రాముల గంజాయి, 75 వేల రూపాయలు నగదు, అదే రైలులో వేరే భోగిలో ప్రయాణిస్తున్న ఒరిస్సా కు చెందిన మహిళ వద్ద నుంచి 8 కేజీలు గంజాయి ని స్వాధీనం చేసుకొని వారు ఇరువురిని అరెస్ట్ చేయడం జరిగిందని గుంతకల్లు రైల్వే నోడల్ అధికారి నెల్లూరు రైల్వే డిఎస్పి జి. మురళీధర్ తెలిపారు. నగరంలోని రైల్వే పోలీస్ స్టేషన్ లో జరిగిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. విశాఖపట్నం నుండి గుర్తు తెలియని వ్యక్తి ద్వారా గంజాయిని కొనుగోలు చేసి కేరళలో గంజా అమ్ముకునేందుకు తరలిస్తుండగా ఒంగోలు రైల్వేస్టేషన్లో పోలీసులు తనిఖీలను చూసి పారిపోతుండగా అతని అదుపులోకి తీసుకొని విచారించగా గంజాయిని అక్రమంగా తరలిస్తున్నట్లు అంగీకరించినట్లు ఆయన తెలిపారు. ఒరిస్సా ప్రాంతం నుండి తిరుపతి ప్రాంతానికి మహిళ ద్వారా గంజాయి (తరువాయి 4లో...)

## పంటలు వేసిన ప్రతి రైతుకు యూరియా

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, సెప్టెంబర్ 16)
జిల్లాలో పంటలు పెట్టిన ప్రతి రైతుకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో యూరియా పంపిణీ సెచే రైతు సేవ కేంద్రాల వివరాలు ముందుగానే రైతులకు తెలియజేయాలన్నారు. మంగళవారం జిల్లాలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ ఎస్ కె లు మరియు పి ఏ సి ఎస్ 27 కేంద్రాల ద్వారా 465.700 మెట్రిక్ టన్నుల యూరియాను 4236 మంది రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఇంకా 60 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## గ్రీనరీపై ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు దృష్టి

### ఐదువేల మొక్కలు నాటించేలా ప్రణాళికలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)
ఒంగోలు నగర అభివృద్ధి పై ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ప్రత్యేక దృష్టి సారించారు. అదే సమయంలో



నగరాన్ని పచ్చని మొక్కలతో తీర్చిదిద్దాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఒంగోలు నగరంలోని ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీల ప్రిన్సిపాల్స్ తో తన క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలి విడతగా నగరంలో ఐదువేల మొక్కలు నాటాలని ఎమ్మెల్యే దామచర్ల నిర్ణయించారు. (తరువాయి 4లో...)



# ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)** 2025-26 వ సంవత్సరానికి ప్రకాశం జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ నాల్గో విడత ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చునని ప్రకాశం జిల్లా కన్వీనర్, ప్రభుత్వ బాలురు ఐటిఐ ప్రధానాచార్యులు సిహెచ్‌యస్‌వి ప్రసాద్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఐటీఐ.ఏపీ.జీవోవి.ఇన్ అను వెబ్సైట్ ద్వారా తమ దరఖాస్తులను 27.09.2025 లోపు నమోదు చేసుకోవాలని, నమోదుకు సంబంధించిన పత్రాలను ప్రింట్ తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఒకటి కంటే ఎక్కువ ఐ.టి.ఐ.లను కూడా ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా దరఖాస్తు చేసిన వారు దరఖాస్తు ప్రింటు కాపీని, ఒరిజినల్ సర్టిఫికేట్లను తీసుకొని ఖచ్చితంగా ఈ నెల 28 లోపు మధ్యాహ్నం గం.2 లోగా లోగా వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ యందు 29.0902025న, ప్రైవేట్ ఐటిఐల యందు 30.09.2025న ప్రవేశానికి దరఖాస్తుతో ఐటిఐలలో కౌన్సిలింగ్ జరుగుతుందన్నారు. పూర్తి వివరములకు 9492277552 ఫోన్ నెంబర్‌ను కార్యాలయ పని వేళలలో సంప్రదించాలని తెలిపారు.

# వీవోలకు ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమం పై అవగాహనా సమావేశం





**(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, సెప్టెంబర్ 16)**

మండలంలోని వెలుగు కార్యాలయంలో వీవోలకు ఉల్లాస్ - అక్షర ఆంధ్ర కార్యక్రమం పై అవగాహనా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉల్లాస్ సూపర్ వైసర్ వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలం లోని సంఘాల సభ్యులకు రాయడం చదవడం రాని సభ్యులకు వాలంటీర్‌ల ద్వారా చదవడం రాయడం నేర్పించాలి అని తెలియచేసారు. అదే విధంగా సంఘాల సభ్యులు ఆర్ధిక వివరాలు పై అవగాహనా పెంచే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ఉపయోగపడుతుంది అని తెలియచేసారు. అదే విధంగా ఎపిఎం ఎల్. కోటేశ్వరరావు మాట్లాడుతూ మండలం లోని అర్హత ఉన్న ఎస్సీ,ఎస్టీ సభ్యులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి అని తెలిపారు. ప్రతి గ్రామ సంఘానికి 20 లక్షలు స్త్రీనిధి రుణాలు ఇవ్వాలి అని తెలిపారు. అదే విధంగా సంఘాల లోని సభ్యులకు జీవనోపాధి కార్యక్రమం క్రింద పీఎంఈజీపీ, పీఎం ఎఫ్ఎంఈ సబ్సిడీ రుణాలు మండలంనకు 10 లోన్స్ ఇవ్వాలి అని తెలిపారు. అనంతరం వీవోలకు మంత్ర బయో మెట్రిక్ డివైజ్ వీవోఏలకు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు గురిజాల నవనీతమ్మ సీసీ లు ఎజ్రా, రామయ్య వీవోఏలు పాల్గొన్నారు.

# పనులలో పురోగతి సాధించాలి వెలుగు ఏపిఎం పిచ్చయ్య



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెంబర్ 16)** వెలుగు ప్రాజెక్టు ద్వారా నిర్వహిస్తున్న పనులలో వివోఏలు పురోగతి సాధించాలని వెలుగు మండల ఏపీఎం పిచ్చయ్య కోరారు. స్థానిక ఎస్సీ బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో మండల వెలుగు సీసీలు, వివోఏలతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఎం మాట్లాడుతూ ప్రభుత్వం వెలుగు ప్రాజెక్టు ద్వారా నిర్వహించే పనులలో త్వరితగతిన లక్ష్యాలను పూర్తిచేసిన వివో ఏ లను అభినందించారు. గ్రామాలలో ప్రతి నెల తప్పనిసరిగా గ్రామ సంఘం సమావేశాలను నిర్వహించి డిఆర్డిఏ వెలుగు ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సేవలను, రాయితీ రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించాలని తెలిపారు. డ్వాక్రా సంఘాలలో ఉండే ఎస్సీ, ఎస్టీ మహిళలకు వడ్డీ లేని రుణాలను అందించి వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ సి నాగభూషణం, సీసీలు నాగయ్య, మనోకుమారి, స్వామి, గోపాల్ రెడ్డి, అకౌంటెంట్ నాగమణి, వివోఏలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ హరిహర క్షేత్రంలో దసరా శరన్నవరాత్రి వేడుకలు





అష్టలక్ష్మి, నోట్ల తో అలంకరణ వేడుకలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం ఆరవ రోజు అమ్మవారు శ్రీ లలిత దేవి అలంకరణ రాత్రికి అష్టోత్తర శత వస్త్ర అలంకరణ, ఆదివారం ఏడవ రోజు అమ్మవారు కంచి కామక్షి దేవి రాత్రికి సువాసిని పూజ జరుపనున్నట్లు తెలుపారు. సోమవారం ఎనిమిదివ రోజు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇస్తారని సరస్వతి పూజ, భరత నాట్యం ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. తొమ్మిదవ రోజు మంగళవారం కనక దుర్గదేవి, అలంకరణ రాత్రికి అమ్మవారికి వన దుర్గ దేవి అలంకారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం పదవ రోజు ఉదయం మహిషశుర మర్దని అమ్మవారు సాయంత్రం షోడశహరతులు వుంటాయని తెలిపారు. గురువారం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి అలంకరణ, రాత్రికి వాసవి అమ్మవారు చెరుకు గడలతో అలంకారంతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారని, శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విజయదశమి నాడు రాత్రికి శమీ పూజ, ఆయుధ పూజ జరుగును అని నిర్వాహకులు తెలిపారు. శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ప్రతి రోజు ఉదయం శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో అమ్మవారు శ్రీచక్ర నవావరణ అర్చన, పంచామృత అభిషేకాలు సామూహిక లలితా సహస్ర నామ పారాయణం, కుంకుమ పూజలు విశేష కైంకర్యాలు పూజలు, ఉభయ దాతల పూజలు, తీర్ధ ప్రసాదాలు, శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం వాహన సౌకర్యం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో సోమవారం నుండి ప్రారంభం కానున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం శ్రీవారి ఆలయ అర్చకులు టి వెంకట కుమారా చార్యులు, నిర్వాహకులు కోరారు.

# 5 కిలోల గంజాయి స్వాధీనం

సరఫరా చేస్తున్నారని ఈ మహిళ తిరుపతిలో ఇళ్లల్లో పని చేసుకుంటూ గంజాయిని విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆమె వద్ద నుంచి కూడా 8 కేజీలు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. గంజాయిని అక్రమ రవాణా జరగకుండా అంతం చేయాలని ఉద్దేశంతో ప్రతిరోజు ఏదో ఒక రైల్లో తనిఖీలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా వీరుని అదుపులో తిసుకొని విచారించి అరెస్టు చేశామని, ఒంగోలు మండల మెజిస్ట్రేట్ ఫిర్యాదు మేరకు వీరి పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరపరుస్తున్నామని అన్నారు. రైల్వే సీఐ మౌలా షరీఫ్, ఎస్ఐ మధుసూదన్‌రావు, రైల్వే పోలీసులను ఆయన అభినందించారు.

# గ్రీనరీపై ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు దృష్టి



మొక్కలు నాటి వదిలేయకుండా వాటి ఎదుగుదల బాధ్యతను వ్యక్తిగతంగా చేసేవిధంగా దామచర్ల కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఒంగోలు నగరంలో ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కాలేజీల్లో డిగ్రీ చదివే విద్యార్థులు, ఇంజనీరింగ్ చదివే విద్యార్థులను ఇందులో భాగస్వామ్యం చేయాలని ఎమ్మెల్యే దామచర్ల సూచించారు. మొక్కలు నాటే ప్రతి విద్యార్థి ఆ మొక్కకు తన కుటుంబ సభ్యుల పేరు పెట్టి దానిని వ్యక్తిగతంగా ఎదిగే విధంగా శ్రద్ధ తీసుకునేలా చూడాలని జనార్దన్ రావు ప్రిన్సిపాల్స్ కు సూచించారు. విద్యా సంస్థలకు సమీపంలో రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే విధంగా చూడాలని ప్రిన్సిపాల్స్ కు సూచించారు. ఈ సమావేశంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, నగర పాలక సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# కట్టుకున్న భార్యను కడ తేర్చేందుకు కుట్ర

అదే గ్రామంలో కొంతకాలం గేదెలుకాసేది. ప్రస్తుతం బేకరీ షాపులో కూలి పనిచేసుకుంటూ పిల్లలను పోషించు కుంటూ జీవనం గడిపేది. కానీ బాలాజీ హైదరాబాదు నుండి గ్రామానికి వచ్చినప్పుడల్లా భార్య భాగ్యలక్ష్మిపై మానసికంగా, శారీరకంగా ఆమెను చిత్రహింసలు చేస్తూ, అనేకసార్లు ఆమెపై దాడి చేయడం జరిగింది. ఈ విధంగా జరుగుతున్న క్రమంలో మరల సోమవారం తిరిగి తన స్వగ్రామానికి వచ్చిఆమెరెండు చేతులను రెండు గుంజలకు కట్టేసి ఒక బడి తతో ఆమెపై శారీరకంగా చిత్రహింసలు చేస్తుండటం, శరీరమంతా గాయాలు చేయడం గమనించిన స్థానికులు అతనిచేష్టలను తీవ్రంగా ఖండించారు. ఎంతో సంస్కారవంతంగా ముగ్గురు పిల్లలను కూలినాలి పనులు చేసుకుంటూ గుట్టుగా సంసారం చేసుకుంటున్న ఆ మహిళపై భర్తబాలాజీ పైశాచికంగా ప్రవర్తించడాన్ని స్థానికులు అతని ఆటగించినప్పటికీ ఎవరిని లెక్క చేయకుండా నాభార్య నాఇష్టం అంటూ ప్రదర్శిస్తున్న ఇతని పైసాచికత్వాన్ని గమనించిన ప్రజలు భాగ్యలక్ష్మికి ఆమెపిల్లలకు సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అతనిపై వెంటనే చర్యలు తీసుకొని, ఆమె భర్త నుండి రక్షణ కల్పించి, వారికి తగిన న్యాయం చేకూర్చాలని పలువురు కోరుతున్నారు.

# దర్గాను చుట్టుముట్టిన మురుగు నీరు

## అనారోగ్యానికి గురవుతున్నామని బెంబేలెత్తుతున్న గ్రామ ప్రజలు

## పట్టించుకోని సంబంధిత అధికారులు



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 16)**

పశ్చిమ ప్రాంతంలోని తర్లుపాడు మండలం, తుమ్మల చెరువు గ్రామంలో వెలసిన హజ్రత్ కాసిం స్వాముల దర్గాకు మంచిపేరు, ప్రఖ్యాతలు కలవు. ఈ దర్గాకు మొహరం పండుగను పురస్కరించుకునేందుకు సుదూం ప్రాంతాల నుండి వేల కొద్ది భక్తులుహజరత్ కాసిం స్వాములను దర్శించుకొనేందుకు వస్తారు. వచ్చిన భక్తులు అనేక కోరికలు కోరుకుంటారు. అనంతరంవారి కోరికలు తీరిన తర్వాత వారి మొక్కులు తీర్చుకొనేందుకు మరల మొహరం పండుగ నాడు అక్కడికి వచ్చి మొక్కులు తీర్చుకుంటారు. అంతేకాక దర్గాకు ముందు బాగాన నీరుపోయే కాలువ కలదు. ఆకాలువ గుండా గ్రామంలోని మురికి నీరు, వర్షపు నీరంతా పారే పరిస్థితి కలదు. ఈ కాలువను దాటి గ్రామ ప్రజలందరూ దేవుని దర్శించుకోవడమే కాక, అదే రహదారి గుండా గ్రామ ప్రజలు పొలాలకు కూడా వెళ్తారు. అలాంటి రహదారితో కూడిన కాలువ మురికి నీరుతోదర్గా చుట్టూ దర్శనమిస్తున్నది. ప్రస్తుతంకాలువ అంతా కంప చెట్లతో మూసుకుపోయి నీరంతా నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లడం జరుగుతుంది. దీంతో ప్రస్తుత సీజన్లో ప్రబలే వ్యాధులైన డెంగు, టైఫాయిడ్, మలేరియా,దగ్గు, విషజ్వరాల బారిన పడే అవకాశాలు మెండుగాఉన్నాయని గ్రామస్తులందరూబెంబేలెత్తుతున్నారు. దీంతోసంబంధిత అధికారులను ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కాలువలోని చెట్లను, పూడికను తొలగించి గ్రామ ప్రజలను రోగాల బారిన పడకుండా ముందస్తు చర్యగా మురికి నీరు నిల్వ ఉండకుండా కాలువను శుభ్రపరిచి ప్రజలను ఆదుకోవాలని గ్రామ ప్రజలందరు అధికారులను వేడుకుంటున్నారు.

# పాఠశాలల్లో లైంగిక నేరాన్ని ఫాల్స్‌గా రిఫర్ చేయబోవడాన్ని అడ్డుకోండి

**సింగరాయకొండ ఎస్ఐ నిర్వాకం పై కలెక్టర్, ఎస్పీలకు రిపోర్టు పంపండి**

**డీఈఓను డిమాండ్ చేసిన దళిత నేత నీలం నాగేంద్రరావు**

**కలెక్టర్, ఎస్పీలకు రిపోర్టు పంపుతానని డీఈఓ హామీ**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)**

ప్రభుత్వ పాఠశాలల్లో లైంగిక వేధింపులపై నమోదైన ఫోక్సో కేసును ఫాల్స్ గా రిఫర్ చేయబోవడాన్ని అడ్డుకోవాలని దళిత నేతలు నీలం నాగేంద్రరావు, పొటికలపూడి జయరాంలు డీఈఓ కిరణ్ కుమార్‌ను డిమాండ్ చేశారు. మంగళవారం దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు, బీసీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు జయరాంలు డీఈఓ ను ఆయన చాంబర్లో కలిశారు. ఈ సందర్భంగా వారు సింగరాయకొండ పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైమ్ నెంబర్ 174/25 పోక్సో కేసు గురించి డీఈఓ తో మాట్లాడారు. సింగరాయకొండ ఎస్సై మహేంద్ర నిర్వాకంపై కలెక్టర్, ఎస్పీలకు రిపోర్టు పంపాలని నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు. సొసైటీలో జరిగే అన్ని నేరాలూ పోలీస్ స్టేషన్ దాకా వెళ్ళవని, పోలీస్ స్టేషన్లో రిపోర్టు చేయనంతమాత్రాన నేరం జరగనట్టు కాదన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నియమితమైన ఎంక్వైరీ కమిటీ సమక్షంలో తమపై లైంగిక వేధింపులు జరిగాయని బాధిత విద్యార్థినులు చెబితే, ఆ నేరాన్ని కోర్టులో నిరూపించాల్సిన పోలీసులు, ఫాల్స్ గా రిఫర్ చేయబోవటానికి డీఈఓ కార్యాలయ అలసత్వమే కారణమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన లైంగిక వేధింపులను ఎన్నడూ ఫాల్స్ గా రిఫర్ చేయలేదన్నారు. రాష్ట్రంలోనే తొలిసారి ఫోక్సో కేసు ఫాల్స్ గా రిఫర్ కావడానికి ప్రకాశం జిల్లా డీఈఓ కార్యాలయ నిర్లక్ష్యమే కారణమన్నారు. లైంగిక వేధింపులకు పాల్పడిన ముగ్గురు టీచర్లు శిక్ష నుంచి తప్పించుకున్నా, విధినిర్వహణలో నిర్లక్ష్యం వహించిన విద్యాశాఖ అధికారులు, ఉద్యోగులు చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. ఆగస్టు 19న డిప్యూటీ ఈఓ నుండి ఎస్ఐ మహేంద్ర కంప్లైంట్ తీసుకోకపోవడంపై కలెక్టర్కు ఫిర్యాదు చేయకపోవడం, ఎస్సై నిర్లక్ష్యం కంటే పెద్ద నిర్లక్ష్యం అన్నారు. పాకల జడ్పీ హై స్కూల్ టీచర్లు మాధవరావు, సుబ్బారెడ్డిలపై ఆగస్టు 7 నే డిప్యూటీ ఈఓ రిపోర్ట్ ఇచ్చినా యాక్షన్ తీసుకోలేదన్నారు. హజరత్తయ్యతో పాటే, పాకల జడ్పీ టీచర్లు చిరుమామిళ్ల మాధవరావు, ఉలిచి సుబ్బారెడ్డిలను కూడా సస్పెండ్ చేసి ఉంటే, ఫోక్సో కేసు ఫాల్స్ చేయాలనే ప్రయత్నం జరిగేది కాదన్నారు. హజరత్తయ్య సినిమా అయిపోయిందని, మాధవరావు, సుబ్బారెడ్డిలు సస్పెండ్ కాకుండా అడ్డుకునేందుకు, లైంగిక వేధింపుల గురించి లోకానికి చెప్పిన ఐదుగురు విద్యార్థినులతో బలవంతంగా అబద్ధాలు చెప్పిస్తున్నారని నాగేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసు ఫాల్స్ అయితే, మాధవరావు, సుబ్బారెడ్డిలు పాకల స్కూల్లోనే పనిచేస్తారని, హజరత్తయ్య సస్పెన్షన్ ఎత్తివేయాల్సి వస్తుందని, ఆయనకు తిరిగి ఊళ్ళపాలెం లోనే పోస్టింగ్ ఇవ్వాల్సి ఉంటుందని జయరాం అభిప్రాయపడ్డారు. ఇదే జరిగితే ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ప్రతిష్ట దిగజారి పోతుందన్నారు. డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వర్ ను మంగళవారం పోలీస్ స్టేషన్ కు పిలిపించిన విషయమై ప్రశ్నించగా, ఫోక్సో కేసును ఫాల్స్ గా రిఫర్ చేస్తున్నామని, సంతకాలు పెట్టాలని తమను అడిగారని, అయితే తాను సంతకం పెట్టలేదన్నారు. స్పందించిన డీఈఓ కిరణ్ కుమార్ సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర నిర్వాకంపై కలెక్టర్ ఎస్పీలకు రిపోర్టు పంపుతానన్నారు. పాకల జడ్పీ హైస్కూల్ టీచర్లు మాధవరావు, సుబ్బారెడ్డిల సస్పెన్షన్ ఫైలు సర్క్యులేట్ చేయాలని ఆదేశించారు. డీఈఓ ను కలిసిన వారిలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య ఉన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో ఆహార సలహా సంఘ సమావేశం

**మీడియాకు సమాచారం ఇవ్వని అధికారులు**

**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, సెప్టెంబర్ 16)**



మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆహార సలహా సంఘ సమావేశం మంగళవారం నిర్వహించారు. మండల తహసిల్దార్ అందుబాటులో లేని కారణంగా ఉప తహసిల్దార్ భారతి బాయ్ రీ సర్వే డిటి సలీం భాష ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని డీలర్ల వద్ద బియ్యం దళారులు కొంటున్న అధికారులు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. ప్రతి నెల కార్డుదారునికి అందజేసే బియ్యాన్ని కిలో 10 రూపాయల కొనుగోలు చేసి బియ్యం మిల్లులకు తరలిస్తున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. ఒక్కో గ్యాస్ సిలిండర్ పై రవాణా చార్జీల కింద 40 రూపాయలు వసూలు చేస్తున్న అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. సమావేశానికి రావలసిన ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రాకుండా సమావేశం నిర్వహించడం వెంటనే ఆయన అధికారులను నిలదీశారు. పత్రికా విలేకరులను పిలవకుండా సమావేశం నిర్వహించడం ఎంతవరకు సబబు అని ఆయన అధికారులను ప్రశ్నించారు. డీలర్లు మాట్లాడుతూ ప్రతినెల గోడౌన్ నుండి వచ్చే బియ్యంలో తరుగులు వస్తున్నాయని ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా వినే నాథుడే లేదని వారు వాపోయారు. ఎన్జీవోస్ మాట్లాడుతూ 70 ఏళ్ళు నిండిన వృద్ధులకు ఇంటి వద్ద బియ్యం సరఫరా చేయవలసి ఉన్న డీలర్లు రేషన్ షాప్ వద్దకే వచ్చి తీసుకెళ్లాలని చెబుతున్నారన్నారు. దీని పై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడి పిల్లలకి అందించే రేషన్ బియ్యాన్ని ప్రతినెల ఒకటవ తేదీన అందజేయాలని ఐసిడిఎస్ అధికారులు కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు బివి రాజయ్య, ఎంఈఓ చేగిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీలు సురేష్, చిరంజీవి, బాల రంగయ్య, వెన్న భాస్కర్‌రెడ్డి, డీలర్లు ఎన్జీవోస్, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య (ఫిషరీస్) పాలిటెక్నిక్ యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్‌తో వైస్ ఛాన్సలర్ సమీక్ష





**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 16)**

ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ టి సుగుణ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ప్రభుత్వ, అనుబంధ మత్స్య పాలిటెక్నిక్ కళాశాలల (కాలేజీ యాజమాన్యాలు, ప్రిన్సిపాల్స్) తో అకడమిక్ సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు శ్రీనిధి పాలిటెక్నిక్ కాలేజీ అధినేత విజయ రత్నం, పొదిలి బెల్లంకొండ ఫిషరీస్ పాలిటెక్నిక్ కాలేజీ అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, నర్సీపట్నం పాలిటెక్నిక్ కాలేజీ అధినేత బచ్చు శ్రీనివాసులు, కాకినాడ ఉపకులపతి డాక్టర్ సుగుణ దృష్టికి అకడమిక్, కౌన్సిలింగ్, ప్లేస్ మెంట్ తదితర అంశాలు తీసుకుని వెళ్ళి చర్చించారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ సుగుణ సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్ కో ఆర్డినేటర్ జసింత , అసోసియేట్ డీన్ రత్నపాల్, యూనివర్సిటీ (ముత్తుకూరు) పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ అనుపమ, యూనివర్సిటీ కోఆర్డినేటర్ రత్నశ్రీ, విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# జ్వరాల బారిన పడకుండా మెడికల్ క్యాంపు






**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 16)**

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని లక్కిశెట్టిపాలెంలో జ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తగా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శరత్ చంద్ర ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. వైద్య సిబ్బందితో ఇంటింటి జ్వరాలు, లార్వా సర్వే చేయడం జరిగింది. జ్వరాలు బారిన పడిన వారికి రక్త పూతలు సేకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ ఈ వర్షా కాలంలో ప్రజలు కొన్ని కొన్ని ఆరోగ్యానికి సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలని కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, దోమలు కుట్టకుండా, పుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పొదిలి నగర పంచాయతీ పరిధిలోని ఏరియాలలో అవసరం అయిన ప్రతి చోట ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్ర్యమంలో టీడీపీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జ్యోతి మల్లికార్జున, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ సుప్రజ, ఏఎన్ఎంలు విజయ, రాణి, ఆశాలు తదితరులు ఉన్నారు.

# వక్ఫ్ చట్టం పై సుప్రీమ్ కోర్టు తీర్పును స్వాగతించదగ్గది

**ఒంగోలు పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్**

**మూడు అంశాలపై సుప్రీంకోర్టు స్టే**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)**



వక్ఫ్ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర తీర్పును స్వాగతిస్తున్నట్లు ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ మైనారిటీ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన వక్ఫ్ చట్టం సవరణలపై ముస్లిం వర్గాలలో నెలకొన్న ఆందోళనను దృష్టిలో పెట్టుకొని, వారి మనోభావాలకు అనుగుణంగా వక్ఫ్ చట్టంను జేపీసీ దృష్టికి వెళ్లేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేశారని పేర్కొన్నారు. అప్పుడు జేపీసి కొన్ని అసమంజస సవరణలను తొలగించగా, నేడు సుప్రీం కోర్టు మధ్యంతర తీర్పులో మిగిలిన అసమంజస సవరణలపై స్టే విధించిందన్నారు. వక్ఫ్ చట్ట సవరణల అమలుపై సుప్రీం కోర్టు మధ్యంతర తీర్పును వెల్లడించి రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులను కాపాడి, తన ఔన్నత్యాన్ని చాటి చెప్పడంతో ప్రజల విశ్వాసాన్ని గెలిచిందన్నారు. వివాదస్పద అస్థిని కలెక్టర్ విచారణ చేసి అనుమతిస్తే తప్ప అది వక్ఫ్ ఆస్తిగా పరిగణించబడదన్న సవరణ, అయిదేళ్లుగా ఇస్లాం మతం పాటిస్తున్న వ్యక్తి మాత్రమే వక్ఫ్ కి దానం చేయగలడు అనే సవరణపై స్టే విధించడం జరిగిందన్నారు. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్‌లో, ముస్లిమేతర సభ్యులు నలుగురు కంటే ఎక్కువ ఉండకూడదని, అలాగే రాష్ట్ర వక్ఫ్ బోర్డులలో ముస్లిమేతర సభ్యులు ముగ్గురు కంటే ఎక్కువ ఉండకూడదని, వీలయినంతవరకు ముస్లింనే రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో గా నియమించాలని సుప్రీంకోర్టు చెప్పిందని రసూల్ పేర్కొన్నారు. రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు రసూల్ మహమ్మద్ తెలిపారు.

# చెరుకూరు ముండ్లమూరివారిపాలెంలో పొలం పిలుస్తుంది



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 16)**

మండలంలోని చెరుకూరు మండలమురి వారి పాలెం గ్రామంలో మంగళవారం వ్యవసాయ అధికారి వి రాము అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాము మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో వేసిన ప్రతి పంటకు రైతులు పంట నమోదు చేసుకోవాలని, వ్యవసాయ సహాయకులు ప్రతి భూమి పార్సెల్ నమోదు చేసుకోవాలని తెలిపారు. యూరియా రసాయనికి ఎరువులలో భూసార పరీక్షల ఆధారంగా అవసరానికి మించి వాడకూడదని పైపాటిగా నానో యూరియా, నానో డి ఏ పి వాడుకోవాలని సూచించారు. పచ్చి రొట్టె ఎరువులు ధర భూసారని విధి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో పెద్దలు ,వ్యవసాయ సహాయకులు, పశువైద్య సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య విచారణ చేపట్టిన త్రి సభ్యకమిటీ సభ్యులు




**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టెంబర్ 16)**

ఇటీవల అప్పుల బాధ తాళలేక మండలంలోని పోతలపాడు గ్రామానికి చెందిన రైతురాచకొండ కాశయ్య ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది.దీంతో ప్రభుత్వఉత్తర్వుల మేరకు మండల త్రిసభ్య కమిటీసభ్యులైన మండల తహసిల్దార్ కె కిషోర్ కుమార్ ,మండలవ్యవసాయ అధికారిని పి జోష్నా దేవి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ బ్రహ్మనాయుడు పోతలపాడు గ్రామంలోనిమృతుడు కాశయ్య ఇంటికి వెళ్లి చావు కు గల కారణాలై పూర్వపరాలన్నింటిని ప్రాథమికంగా విచారించడం జరిగింది. ఈ సమాచారాన్ని జిల్లాఉన్నతాధికారులకు తెలియజేయడంజరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వో, వీహెచ్ఎలు, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన కనిగిరి డిఎస్పి



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, సెప్టెంబర్ 16)**

హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్‌ను మంగళవారం కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను సు క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే పెండింగ్ కేసుల దర్యాప్తును త్వరగా పూర్తిచేయాలని స్పష్టం చేశారు. తదుపరి స్టేషన్ పరిసర ప్రాంతాలు పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సిఐ ఖాజావలి, ఎస్ఐ మాధవరావు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)**

ఒంగోలులోని విద్యుత్ భవన్లో ఏపీ సీపీడీసీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పి పుల్లారెడ్డి ప్రకాశం జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్రాల ముఖ్య పథకాలైన ఆర్డిఎస్ఎస్ మరియు పీఎం సూర్య ఘర్ పురోగతి మీద, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, పరివర్తకాల పనితీరు, విద్యుత్ శాఖ మీద ప్రజల అభిప్రాయం, విద్యుత్ కలెక్షన్లు మరియు బకాయిలు మీద సమీక్ష నిర్వహించారు. ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయాలని, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చే విషయంలో అధికారులు ఎవరూ నిర్లక్ష్యం వహించకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అలాగే జిల్లాలో సోలార్ రూఫ్ టాప్ కనెక్షన్లు అధికంగా ఏర్పాటు చేయడం కోసం ప్రతి ఒక విద్యుత్ అధికారికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించారు, అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ అందరికీ అందించాలని దానికోసం ఫీడర్ పెట్రోలింగ్ చేసి లోపాలను సరి చేయాలని తద్వారా ప్రజలకు విద్యుత్ శాఖ పట్ల సాటిస్ఫాక్షన్ లెవెల్స్ పెరుగుతాయని తెలిపారు. ప్రజలకు స్మార్ట్ మీటర్లు పట్ల ఉన్న అపోహలను తొలగించాలని ప్రతి ఒక్కరికి స్మార్ట్ మీటర్ యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ మారుతున్న సమాజంలో స్మార్ట్ మీటర్ వల్ల కలిగే ఉపయోగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని కోరారు.పీఎం కిసాన్ పథకం అమలు కోసం కావలసిన భూములను సేకరణ త్వరతగతిన పూర్తి చేయాలని అదేశించదం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ డైరెక్టర్ మురళీకృష్ణ యాదవ్, ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈ ఈలు, డిఈఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# రసాయనిక ఎరువులు వాడకం తగ్గిద్దాం నానో ఎరువుల వాడకం అలవాటు చేసుకుందాం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 16)**








మండలంలోని మల్లవరం, అక్కచెరువు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు కంది పంటలో కలుపు తీతలో తీసుకోవలిసిన యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. యూరియా ఔట్ రిచ్ కార్యక్రమం లో భాగంగా రసాయనకి ఎరువులు వాడకం తగ్గిద్దాం నానో ఎరువుల వాడకం అలవాటు చేసుకుందాం. దీనిలోని భాగంగా యూరియాను పరిమితికి మించి విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు వేసి సారవంతమైన భూమిని సాగుకు పనికి రాకుండా పోవుట మరియు పర్యావరణం నాశనం చేయడం సాగు ఖర్చులు అధిక భాగం ఎరువులకు హెచ్చించి తలకు మించిన ఆర్థిక భారం మోయుట పంటకు అవసరమైనా యూరియా తగు మోతాదు లో సగ భాగం యూరియా రూపంలో సగభాగం నానో యూరియా రూపంలో వాడుకోవాలి అదేవిదంగా భూసార పరీక్ష ఫలితాలను బట్టి ఎరువులు వాడుకోవాలని వారు ఆయన తెలియజేశారు. ద్రవ రూపంలో ఉన్న నానో ఎరువులను అలాగే జీవన ఎరువులన వాడుట అలాగే శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు చూచనలు పాటిస్తూ ఎరువులు వినియోగిస్తే మంచిదని తెలియజేశారు. తేదీ 16.09.2025న పొదిలి మండలం లోని మల్లవరం , అక్కచెరువు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి, పొదిలి డి శ్రీనివాసులు కంది పంట లో కలుపు తీత లో తీసుకోవలిసిన యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. యూరియా ఔట్ రిచ్ కార్యక్రమం లో భాగంగా రసాయనకి ఎరువులు వాడకం తగ్గిద్దాం నానో ఎరువుల వాడకం అలవాటు చేసుకుందాం..... దీనిలోని భాగంగా యూరియాను పరిమితికి మించి విచక్షణ రహితంగా రసాయనిక ఎరువులు వేసి సారవంతమైన భూమిని సాగుకు పనికి రాకుండా పోవుట మరియు పర్యావరణం నాశనం చేయడం సాగు ఖర్చులు అధిక భాగం ఎరువులకు హెచ్చించి తలకు మించిన ఆర్థిక భారం మోయుట పంటకు అవసరమైనా యూరియా తగు మోతాదు లో సగ భాగం యూరియా రూపంలో సగభాగం నానో యూరియా రూపంలో వాడుకోవాలి అదేవిదంగా భూసార పరీక్ష ఫలితాలను బట్టి ఎరువులు వాడుకోవాలని వారు ఆయన తెలియజేశారు. ద్రవ రూపంలో ఉన్న నానో ఎరువులను అలాగే జీవన ఎరువులన వాడుట అలాగే శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు చూచనలు పాటిస్తూ ఎరువులు వినియోగిస్తే మంచిదని తెలియజేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ బ్లాక్ బర్లీ పొగాకు సాగును ఈ ఖరీఫ్, రబీ 2025-26 సీజన్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సాగును నిషేదిస్తూ జీవో 740ని విడుదల చేయడం జరిగిందని. కావున బ్లాక్ బర్లీ పొగాకు సాగు ఏ రైతు కూడా సాగు చేయకూడదని రైతులకి తెలిపారు. అదే వింగా వైట్ బర్లీ సాగుచేసేటువంటి రైతులందరూ ముందస్తుగా సంబంధిత కంపెనీ వారిని సంప్రదించి సాగు కు సంబందించిన అంగీకార పత్రం తీసుకొని మాత్రమే నారు లేదా పంట సాగు చెయ్యాలి అని అలా కానీ యెడల సాగు రైతులు మరలా కొనుగోలు సమయంలో ఇబ్బందులు ఎదురైతాయని అలాంటి సమస్యలు రాకుండా ముందుగా అంగీకార పత్రాలు తీసుకొని రైతులు సాగుచేయ్యాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల వ్యవసాయ సహాయకుడు జి గురుబ్రహ్మం, రైతులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పిడుగులతో కూడిన వర్షం ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)**

రాష్ట్రంలో బుధవారం కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉరుములతో కూడిన వర్షాలు పడేటప్పుడు చెట్ల కింద నిలబడరాదని సూచించారు. అనకాపల్లి,కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

# పంచాయతీ పైప్ లైన్ పై విద్యుత్ పోల్

### పైపు పగిలి వృధాగా పోతున్న త్రాగునీరు
### ముక్కెళ్లపాడులో నిలిచిపోయిన త్రాగునీటి సరఫరా
### ప్రజలు విన్నవించినా పట్టించుకోని పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖల అధికారులు
### ప్రభుత్వ చీఫ్ విప్ ఆదేశాలను భే ఖాతర్ చేసిన అధికారులు

**(షణ్ముఖ వెలుగు, నూజండ్ల, సెప్టంబర్ 16)**

నూజెండ్ల మండలం ముక్కెళ్లపాడు గ్రామంలో త్రాగునీటి పైపు లైన్ పై విద్యుత్ స్తంభం వేయడంతో బరువుకు త్రాగునీటి పైపు పగిలి నీరు వృధాగా పోతున్నాయి. గ్రామానికి తాగునీరు సరఫరా అయ్యే ప్రధాన పైపులైన్ పగిలిపోవడంతో నేటి సరఫరా నిలిచిపోయింది. ఎలక్ట్రికల్ అధికారులు, సిబ్బంది నిర్వాకంతో పైపులైను పగిలిపోయి త్రాగునీటి సరఫరా నిలిపి నాలుగు రోజులు గడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో 50 ఏళ్ల నాటి విద్యుత్తు పోల్స్ ను ఇట్టే వల విద్యుత్ శాఖ అధికారులు మార్చి నూతన పోల్స్ ని ఈనెల 11వ తేదీన వేశారు. 12వ తేదీన ఉదయం గ్రామానికి త్రాగునీటిని విడుదల చేయగా నూతనంగా వేసిన విద్యుత్ పోల్ నుండి నీరు వృధాగా పోతున్నాయి. పైప్ లైన్ పై విద్యుత్ స్తంభం వేయటం వలన పైపు పగిలి పోయిందని వెంటనే విద్యుత్ మార్చాలని సంబంధిత కాంట్రాక్టర్కు గ్రామ ప్రజలు విన్నవించారు. కాంట్రాక్టర్ పెడచెవిన పెట్టడంతో ఎలక్ట్రికల్ ఏఈ, డిఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ కి గ్రామస్తులు విన్నవించిన పట్టించుకోలేదు. దీంతో గ్రామంలో త్రాగునీటి సరఫరా నిలిచిపోయి ఇబ్బంది పడుతూ ఈనెల 12వ తేదీన సాయంత్రం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ను కలిసి విన్నవించారు. వెంటనే సమస్యను పరిష్కరించవలసిందిగా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నాలుగు రోజులు గడుస్తున్న అధికారుల్లో ఎటువంటి చలనం లేదు. గ్రామంలో త్రాగునీటికి ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి సంబంధిత అధికారులు వెంటనే విద్యుత్ స్తంభాన్ని మార్చి, పైప్ లైన్ మరమ్మత్తులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు నిర్లక్ష్యాన్ని వీడకపోతే జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు, సమస్య పరిష్కారానికి ఆందోళన చేస్తామని గ్రామ ప్రజలు హెచ్చరించారు.



# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

## స్వచ్ఛ సాగర్ - సురక్షిత సాగర్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 16)**

మన సముద్ర సంపదను కాపాడుకోవడం, తీర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మంగళవారం పెదపట్టపుపాలెంలో నిర్వహించిన 'స్వచ్ఛ సాగర్, సురక్షిత సాగర్' (స్వచ్ఛమైన సముద్రం, సురక్షితమైన సముద్రం) అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు, కాలుష్యం కారణంగా సముద్ర జీవరాశుల మనుగడకు తీవ్ర ప్రమాదం ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల జీవనోపాధికి, తీరప్రాంత పర్యావరణానికి పరిశుభ్రత అత్యంత కీలకమని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అందులో భాగంగానే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.



### రామాయపట్నం పోర్టుతో మారనున్న తలరాత

నూతనంగా నిర్మితమవుతున్న రామాయపట్నం పోర్టుతో ఈ ప్రాంత భవిష్యత్తు మారనుందని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు రానున్న తరుణంలో మన తీరాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. పోర్టు అభివృద్ధికి పరిశుభ్రమైన వాతావరణం ఎంతో దోహదపడుతుందని, పర్యాటకంగా కూడా ఈ ప్రాంతం అభివృద్ధి చెందడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయన వివరించారు. కార్యక్రమం అనంతరం, ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందరితో కలిసి స్వయంగా బీచ్‌లోని ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమములో మృత్యశాఖ ఏడీ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ నిధులు విడుదల చేయాలి

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని డిమాండ్ చేసిన దళిత నేత నీలం




**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, సెప్టెంబర్ 16)**

ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల సంక్షేమ నిధుల్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. మంగళవారం ఎర్రగొండపాలెం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో నీలం నాగేంద్రం మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల సంక్షేమంపై ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచిందన్నారు. అధికారంలోకి వచ్చి 14 నెలలైనా ఎస్సీ ఎస్టీ బీసీలకు కార్పొరేషన్ల ద్వారా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. జగన్ ప్రభుత్వం రద్దు చేసిన ఎస్సీ ఎస్టీ బీసీల 27 సంక్షేమ పథకాలను తాము అధికారంలోకి వస్తే పునరుద్దిస్తామని కూటమి ప్రజాగలం పేరిట ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిందన్నారు. ఎస్సీ ఎస్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పిన రాష్ట్రంలో ఏ ఒక్కరికి కూడా పెన్షన్ మంజూరు చేయకుండా ఎస్సీ ఎస్టీలకు కుచ్చు టోపీ పెట్టిందన్నారు. అలాగే 24-25 ఆర్థిక సంవత్సరంలో మాల కార్పొరేషన్ కు 341 కోట్లు మాదిగ కార్పొరేషన్ కు 400 కోట్లు మంజూరు చేసినట్లు పబ్లిసిటీ చేసుకుని ఆర్థిక సంవత్సరం ముగిసిన ఒక్క రూపాయి కూడా మాలా మాదిగలకు సబ్సిడీ రుణం ఇవ్వలేదన్నారు. తిరిగి 25-26 ఆర్థిక సంవత్సరానికి వేలకోట్లతో ఎస్సీ ఎస్టీ బీసీలకు యాక్షన్ ప్లాన్ ప్రకటించారే కానీ ఆరు నెలలైనా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. కోటమీ ప్రభుత్వం ఎస్సి, ఎస్టి బీసీ కార్పొరేషన్ల ఆన్లైన్ కూడా ఆపేసిందన్నారు. బీసీలతో పాటు ఈడబ్ల్యూఎస్ పేరుతో అగ్రకులాలకు 60 ఏళ్ల రుణారహతగా నిర్ణయించి ఎస్సీ ఎస్టీలకు మాత్రం 50 ఏళ్లకు తగ్గించి కోటమి ప్రభుత్వం కపటి ప్రేమ చూపించిందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా నిష్పత్తి ప్రకారం జిల్లాలకు యూనిట్లు మంజూరు చేయకుండా మొక్కుబడిగా కాబూలీ వాల నిబంధనలతో కోటమి ప్రభుత్వం మంజూరు చేసిన సబ్సిడీ రుణాల విధానాన్ని తాము వ్యతిరేకించడంతో ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ నిరుద్యోగులకు సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్ఎస్ఎఫ్‌డీసీ, ఎన్ఎస్ టీఎఫ్‌డీసీ, ఎన్‌బీసీఎఫ్‌డీసీ లాంటి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ యువ నందున కేంద్రం నిధులు మంజూరు చేయడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిలిపివేసిన ఎస్సీ ,ఎస్టీ నిరుద్యోగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు మంజూరు చేయటానికి అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ప్రకటన చేయాలన్నారు. నక్సలైట్లతో ప్రభుత్వ చర్చలప్పుడు దళితుల భూ సమస్యలపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోనేరు రంగారావు జీవోలకు అధికారులను నియమించారు. కానీ దళితుల భూ సమస్యలు మాత్రం పరిష్కారం లేదన్నారు. మార్కాపురం డివిజన్లో కూడా దళితులకు స్మశాన భూములు జీవో నెంబర్ 1235 ప్రకారం స్మశాన భూములు కేటాయించాలని ఇటీవల తాము సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని కలిసి డిమాండ్ చేశామన్నారు. తట్టు ప్రకారం చట్ట ప్రకారం ముందస్తుబేలు ఇవ్వకూడదని ఎస్సీ ఎస్టీ కేసుల్లో తెలంగాణ ఆంధ్ర ప్రభుత్వాలు 7 సంవత్సరాల లోపు శిక్ష పడే కేసుల్లో 41ఏ నోటీసులు ఇచ్చి చట్ట విరుద్ధంగా అగ్రకులాలకు పోలీస్ అధికారులు రక్షణ కల్పిస్తున్నారు అన్నారు. ప్రతిపక్ష రాజకీయ నాయకులపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి అధికార పార్టీ నాయకులు వారిని అరెస్టు చేస్తున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలు హక్కులకై సంక్షేమానికై కూటమి ప్రభుత్వంపై పోరుకు సిద్ధపడాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు దళిత బహుజనులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య ఎర్రగొండపాలెం నియోజకవర్గ అధ్యక్షులు ఎలీషాల కోటేశ్వరరావు కార్యదర్శి కాకుమాను రవి మాలపోలు శాంత కుమార్ వివిధ సంఘాల నాయకులు జుంజు చినబాబు సింగిపోగు సుబ్బయ్య రెడ్డి పోగు తిమోతి తదితరులు పాల్గొన్నారు.

# జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం









**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 16)**

మండల కేంద్రమైన ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం మరియు ఎకో క్లబ్ వారు వారు అంతర్జాతీయ ఓజోన్ పరిరక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మనం చేస్తున్న కొన్ని పనులు, ఓజోన్ పొరను దెబ్బతీస్తున్నాయి. ఎండ వేడి పెరిగినా, వానలు కురవకపోయినా, అడవులు తగ్గిపోయినా, కాలుష్యం ఎక్కువైనా ఇలాంటి అనర్థాలన్నీ ఓజోన్ పొరను దెబ్బతీస్తాయి. పాల పై మీగడలా ఈ ఓజోన్ అనే వాయువు భూమి చుట్టూ ఓ పొరలా అల్లుకొని ఉంది. ఇది భూమి నుంచీ స్ట్రాటో ఆవరణంలో 15 నుంచీ 50 కిలోమీటర్ల మందంలో విస్తరించి ఉంది. సూర్యుడి నుంచీ వచ్చే అతి నీలలోహిత కిరణాలు డైరెక్టుగా భూమిపై పడనివ్వకుండా ఓజోన్ పొర అడ్డుకుంటోంది. ఫలితంగా భగభగ మండే కిరణాలు మనపై పడకుండా ఉంటున్నాయి. ఆ పొరే గనక లేకపోతే ఆ కిరణాలు డైరెక్టుగా భూమిపై పడి మొత్తం ప్రాణికోటి చనిపోయేదే. సమస్యేంటంటే పెరుగుతున్న భూతాపం (వేడి) వల్ల నానాటికీ ఓజోన్ వాయువు తగ్గిపోతోంది. 1980లో మొదటిసారి ఓజోన్ పొరకు రంధ్రం పడిన విషయాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. అందువల్ల భూమిపై డైరెక్టుగా సూర్యకిరణాలు పడిపోతున్న విషయం బయటపడింది. ఇలాగే పొర విచ్ఛిన్నం అవుతూ పోతే కోట్ల మంది ప్రజలు, జంతువులు, పక్షులు, చెట్లు అన్నిటిపైనా వ్యతిరేక ప్రభావం పడుతుంది. చర్మంపై తీవ్రమైన సూర్యకిరణాలు పడి... క్యాన్సర్ వంటి రోగాలు వచ్చే ప్రమాదం ఉంది. అంతేకాదు పిల్లలు పుట్టే అవకాశాలు కూడా తగ్గిపోతాయని అధ్యాపకులు విద్యార్థులకు తెలిపారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన ర్యాలీలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, రసాయన శాస్త్ర విభాగం, ఎకో క్లబ్ కన్వీనర్ డి సుజాత, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ మాణిక్యరావు, రసాయన శాస్త్ర అధ్యాపకుడు జి కిషోర్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.

# చిలకపాటికి శుభాకాంక్షలు తెలిపిన ముచ్చు



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 16)**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను ప్రకటించింది. కార్పొరేషన్ డైరెక్టర్ గా కందుకూరు కి చెందిన చిలకపాటి మధుబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకి కందుకూరు పట్టణ టిడిపి కార్యదర్శి ముచ్చు శ్రీనివాసులు యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముచ్చు శ్రీనివాసులు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడితే ఫలితం వస్తుందనేది మధుబాబు ఓ నిదర్శనం అన్నారు. చిలకపాటి కి ఈ హెూదా రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పార్టీ కోసం కష్టపడడమే తప్ప ఎప్పుడు కూడా ఏది ఆశించని మంచి మనసున్న వ్యక్తి చిలకపాటి మధు అని తెలిపారు. అందుకే ఆయనను పార్టీ గుర్తించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు ముచ్చు తెలిపారు.

# 19న జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణంపై సమీక్షా సమావేశం

**హాజరుకానున్న రాష్ట్ర నేతలు షేక్ మస్తాన్ వలి, జి సత్యేంద్ర బాబు**

**షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)**

ఈ నెల 19వ తేదీ ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణంపై ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో మధ్యాహ్నం రెండు గంటలకు జరుగనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రామస్థాయి నుంచి పార్టీని సమస్త గతంగా నిర్మాణం చేపట్టడం కోసం గత నెల 9వ తేదీన చీమకుర్తి పట్టణంలో నిర్వహించిన జిల్లా పార్టీ కార్యవర్గ సమావేశానికి కొనసాగింపుగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా పార్టీ ఇంచార్జ్ గౌతు సత్యేంద్ర బాబులు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నియోజకవర్గంల వారీగా ఇప్పటివరకు మండల కమిటీలు ఏర్పాటుపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, అలాగే జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికారి యాత్రకు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహణపై చర్చించడం జరుగుతుందనీ, అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల కార్యవర్గాల ఏర్పాటుపై సమీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, అలాగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా సెప్టెంబర్ 19 నాటికి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లాలో ఈ సంవత్సర కాలంలో నిర్వహించిన పార్టీ కార్యక్రమాలపై ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) నివేదిక ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు ఒంగోలు మిరియాల పాలెం సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం నుండి ట్రంకు రోడ్డు మీద గా బాపూజీ , కాంప్లెక్స్, అద్దంకి బస్టాండ్ వరకు ఓట్ చోరీ కార్యక్రమానికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేపట్టిన యాత్ర కు మద్దతుగా సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున రాష్ట్ర పార్టీ నాయకులు, నియోజకవర్గ సమన్వయ కర్తలు, జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, జిల్లా పార్టీ పరిశీలకులు, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు, విద్యార్థి యువజన మహిళ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# సొసైటీ భవనానికి స్థలం కేటాయించండి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 16)**

వ్యవసాయ సహకార పరిమితి సంఘం సొంత భవనం కట్టుకునేందుకు మంగళవారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత కు వినతి పత్రం అందజేశారు. పొన్నలూరు సంఘం నందు 14వేలకు పైగా మెంబర్లు, 12 కోట్లు అవుట్ స్టాండింగ్ రుణములు మంజూరు చేయడం జరిగిందని సంఘం సభ్యులు సామర్థ్యం కోసం సొంత భవనం ఏర్పరచుటకు 10 సెంట్లు ప్రభుత్వ భూమి కేటాయించవలసిందిగా కోరుచున్నామని పిఏసిఎస్ చైర్పర్సన్ ఉన్నం కొండలరావు ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మండల సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మండల ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనతో ప్రగతి బాట

**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

**రూ.45 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న**

**సిసి రోడ్లు, గ్రామ నూతన సచివాలయ భవనం ప్రారంభం**

**35 వైసీపీ కుటుంబాలు టిడిపిలో చేరిక**

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే ఇంటూరి**



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 16)**

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేసి చూపుతుందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఉలవపాడు మండలంలో మంగళవారం ఉదయం చాకిచర్ల, పెదపట్టపుపాలెం గ్రామాలలో రూ. 45 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడంతో పాటు, పెదపట్టపుపాలెంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చాకిచర్ల గ్రామానికి చెందిన 35 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబాలు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి, పాత, కొత్త నాయకులు కలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.



**ప్రజలకు సుపరిపాలనే లక్ష్యం ..**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్ర ఖజానాను సొంత వారికి ధారాదత్తం చేసి, పరిపాలన వ్యవస్థను గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి సుపరిపాలన అందిస్తుందని భరోసా ఇచ్చారు. గత సార్వత్రిక ఎన్నికల్లో పెద్దపట్టపుపాలెం ప్రజలు తనపై నమ్మకంతో మంచి మెజార్టీతో దీవించారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామంలో ఏ అభివృద్ధి సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నప్పటికీ, ఇచ్చిన మాటకు కట్టుబడి వృద్ధులకు రూ. 4000, వికలాంగులకు రూ. 6000, శాశ్వత అంగవైకల్యం ఉన్నవారికి రూ. 15,000 పెన్షన్ అందిస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశయం మేరకు, పిల్లలందరూ చదువుకోవాలనే ఉద్దేశంతో 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ ఒక్కొక్కరికి రూ. 15,000 ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. వీటితో పాటు మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, మత్స్యకారులకు రూ. 20,000 ఆర్థిక సహాయం వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమానికి ముందుగా, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్.టి. రామారావు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ పర్యటనలో ఎమ్మెల్యేకు గ్రామస్తులు, మహిళలు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున, తూపిలి రమేష్, పార్టీ నాయకులు సుదర్శి శీను, ఎందేటి శ్రీను, మిరియం భాస్కర్, సాంబయ్య వెంకటేశ్వర్లు, తాటితోట రవి, పున్నేపల్లి రవి, తోట కోటేశ్వరరావు, గంటా వెంకటేశ్వర్లు, మిరియం వెంకటేశ్వర్లు, తోట భాగ్యం, ఆవుల వాసు, ఆవుల రామ్మూర్తి, పి. రామ్మూర్తి, బ్రహ్మారెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, ప్రసాద్, అప్పాడి నాగరాజు, పార్ల గోవిందు, మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, మహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







# సచివాలయ సిబ్బందిని అభినందించిన కమిషనర్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 16)**

ఆంధ్ర ప్రదేశ్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ పరీక్షలలో ఉత్తీర్ణులై నిన్న ప్రభుత్వం ప్రకటించిన అభ్యర్థుల తుది జాబితాలో చోటు సంపాదించిన 14 మంది సచివాలయ సిబ్బందిని మంగళవారం ఒంగోలు నగరపాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు తన ఛాంబర్ నందు అభినందించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఒంగోలు నగరపాలక సంస్థకి సంబంధించిన సానిటరీ సెక్రటరీలు 7 గురు (స్కూల్ అసిస్టెంట్ -3 , టీజీటీ - 3 , పీజీటీ- 1), వెల్ఫేర్ సెక్రటరీలు 4 గురు (స్కూల్ అసిస్టెంట్ -3 , టీజీటీ- 1), అడ్మిన్ సెక్రటరీలు 2 (స్కూల్ అసిస్టెంట్ -2), ఎడ్యుకేషన్ సెక్రటరీ 1 (స్కూల్ అసిస్టెంట్ - 1) మొత్తంగా 14 మంది సచివాలయ సిబ్బంది మెగా డీఎస్సీ తుది జాబితాలో చోటు దక్కించుకోవటం హర్షణీయం అని చెప్పారు. ఈ సందర్భంగా మెగా డీఎస్సీ తుది జాబితాలో ఎంపికైన 14 మంది సచివాలయ సిబ్బంది అందరు కూడా డీఎస్సీ పరీక్షల సన్నాహకానికి వారికి సెలవలు మంజూరు చేసినందుకు నగరపాలక సంస్థ కమీషనర్‌కి కృజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కే వెంకటేశ్వరరావుతో పాటు, ఇంచార్జి మేనేజర్ శ్రీహరి, 14 మంది డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com